

సరూర్‌నగర్‌లోని బంగారు మైసమ్మ దేవాలయంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్, ఆలయ ధర్మకర్తలు బేర బాలకిషన్, ఆకుల అరవింద్‌కుమార్ తదితరులు



డాక్టర్స్‌కాలనీలో నిర్వహించిన రాములవారి కల్యాణోత్సవంలో భక్తులు



వెంకటేశ్వరాలయంలో దీపోత్సవంలో మహిళలు

మార్మోగిన రామనామం

- వాడవాడలా జై శ్రీరాం నినాదాలు
- అంతటా పండగ సందడి
- ఎల్ఈడీలు, స్ర్కీన్లపై వీక్షణం

'జై రామ్.. జైజై శ్రీరామ్' నినాదాలతో కాలనీలు, బస్తీలు మార్మోగిపోయాయి. వాడవాడలా రామ నామ జపంతో భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఇళ్లకు పచ్చని తోరణాలు, ఇళ్ల ముందు జై శ్రీరామ్ పదాలతో రంగవల్లులు, వీధుల్లో కాషాయ వర్ణంలో శ్రీరాముడి చిత్రాలతో కూడిన తోరణాలు, ఆలయాల్లో భజనలు, కీర్తనలు, అర్చనలు, ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. ఇలా ఎక్కడ చూసినా రామయ్య సందడే! అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవం సందర్భంగా సోమవారం కనిపించిన ఆధ్యాత్మిక వాతావరణం ఇది. అనేక ప్రాంతాల్లో ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవం ప్రత్యక్ష వీక్షణం కోసం ఎల్ఈడీ స్ర్కీన్‌లు, ప్రొజెక్టర్లు ఏర్పాటు చేశారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాలనీల ప్రతినిధులు, ఆలయ కమిటీల ప్రతినిధులు, సామాన్య భక్తులు ఆయా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం పలు ప్రాంతాలలో శోభాయాత్రలు నిర్వహించారు. రాత్రి బాణాసంచా కాలుస్తు సంబరాలు జరుపుకున్నారు. ఎక్కడ చూసినా పండగ వాతావరణం కనిపించింది.

ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ జోన్ బృందం (ఆంధ్రజ్యోతి)



హుడా కాంప్లెక్స్ రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన స్ర్కీన్‌పై అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవం ప్రసారాన్ని తిలకిస్తున్న భక్తులు



దిల్‌సుఖ్‌నగర్‌లో భక్తులకు జ్యూస్‌ను పంపిణీ చేస్తున్న ఎల్బీనగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి



ఈస్ట్‌జోన్ డీసీపీ జానకీ దరావత్‌కి రామాయణం గ్రంథాన్ని అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



సీత, రామ, ఆంజనేయ విగ్రహాలను ఊరేగింపుగా సంస్థాన్ లోపలికి తీసుకువస్తున్న దిల్‌సుఖ్‌నగర్ శ్రీషిర్డి సాయి సంస్థాన్ ట్రస్ట్ చైర్మన్ గుండా మల్లయ్య దంపతులు



బీఎన్‌రెడ్డినగర్‌లో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, కార్పొరేటర్ లచ్చిరెడ్డి



వనస్థలిపురం శ్రీలక్ష్మీగణపతి దేవాలయంలో నిర్వహించిన శ్రీరాముని పల్లకి సేవలో వనస్థలిపురం ఏసీపీ భీమ్‌రెడ్డి, ఆలయ చైర్మన్ అశోక్‌కుమార్ గౌడ్, మిట్టా రామ్మోహన్, కృష్ణమోహన్ తదితరులు



నాగోల్‌లో శ్రీబాల రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తదితరులు



మాదన్నపేటలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు సహదేవ్ యాదవ్



ఇంద్రప్రస్థ కాలనీలో ఎల్ఈడీ స్ర్కీన్‌లో వీక్షిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి , మధుకర్‌రెడ్డి తదితరులు



ఎస్‌బీహెచ్-బీ కాలనీలో నగర సంకీర్తనలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణారెడ్డి



ముసరాంబాగ్ ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీలోని టీ జంక్షన్‌లో ఏర్పాటు చేసిన బిగ్ స్ర్కీన్‌లో అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ వీక్షిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి



సరూర్‌నగర్‌లోని శ్రీమహాగణపతి దేవాలయంలో బిగ్ స్ర్కీన్ ద్వారా అయోధ్యలో బాలరాముని ప్రాణ ప్రతిష్ఠ వీక్షిస్తున్న ఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుందర్‌రెడ్డి, కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి రమేశ్‌రెడ్డి తదితరులు



అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠాపనోత్సవంలో బీజేపీ నేత అందెల శ్రీరాములుయాదవ్



బడంగ్‌పేట్ సాయికృష్ణా ఎన్‌క్లేవ్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మేయర్ పారిజాతారెడ్డి



రామ కీర్తనలు పాడుకుంటూ అన్మగల్ హయత్‌నగర్‌లో రోడ్డుపైన కోలాటాలు ఆడుతున్న మహిళలు





అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహావిష్కరణ సమయంలో అష్టలక్ష్మి దేవాలయ సమీపంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అష్టలక్ష్మీ ఆలయంలో ఆధ్యాత్మిక కార్య క్రమాలు

హైదరాబాద్ : ఇప్పటివరకు 500కు పైగా సుందరకాండలు ఉచితంగా నిర్వహించి వందలాది మంది శిష్యుల మన్ననలు పొందిన శ్రీమాన్ శృంగారం సింగరాచార్యుల వారి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహావిష్కరణ సమయంలో అష్టలక్ష్మీ దేవాలయ సమీపంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఉదయం నుంచి ప్రారంభించి శ్రీరాముని నామకరణ మహోత్సవం, అనంతరం శ్రీరామ, సీతాదేవి సహస్రనామార్చనలు, అష్టోత్తర శతనామార్చనలు ఎంతో వైభవంగా నిర్వహింపచేశారు. ఈ కార్యక్రమాల్లో 200 మంది పైగా భక్తులు పాల్గొని తరించారు.



హయత్‌నగర్ రామ భక్తుల భారీ ర్యాలీ



కర్మన్‌ఘాట్‌లోని శ్రీ హనుమాన్ దేవస్థానంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి తదితరులు

రూ.2.91కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



ద్వారకానగర్ కాలనీలో కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



తొర్రూర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

చంపాపేట, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్‌లోని పలు కాలనీలలో సోమవారం జీహెచ్ఎంసీ నిధులు రూ.2.91కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టారు. డివిజన్‌లోని బీమానగర్ కాలనీలో పార్కు కంపౌండ్‌హాల్ నిర్మాణం, సాయిగణేష్‌నగర్ కాలనీ, సాగర్ ఎన్‌క్లేవ్ కాలనీ, విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీ, ఆర్‌కేఆర్ ఎన్‌క్లేవ్ కాలనీలలో సీసీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ద్వారకానగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంను అన్నివిధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అన్నారు. ఇప్పటికే ప్రధానమైన సమస్యలను పరిష్కరించనున్నట్లు, మిగిలిపోయిన సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మానాయక్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆందోజు సత్యంచారి, ఆయా కాలనీల ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, తొర్రూర్‌లోని వార్డు నెంబర్ 16, 17లలో రూ.2కోట్లతో చేపట్టిన, చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలోని శ్రీనగర్ టౌన్‌షిప్, రాఘవేంద్ర కాలనీ, రేణుకా రెసిడెన్సీ, బాలాజీనగర్, ఎంఆర్ఆర్ కాలనీ, వడ్డెర బస్తీలలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్‌ల ప్రహరీలను ప్రారంభించారు. త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌లను కోరారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటి చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ హరిత ధన్‌రాజ్‌గౌడ్, కమిషనర్ శ్రీకాంత్, తొర్రూర్ కౌన్సిలర్ నక్క శివలింగంగౌడ్, కౌన్సిలర్‌లు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, సునీల్, మల్‌రెడ్డి యాదిరెడ్డి, సామ భీంరెడ్డి, కొంతం వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మి అంజయ్య, కుంట గోపాల్‌రెడ్డి, ఎస్.మాణిక్‌రెడ్డి, మేతరి దర్శన్ పాల్గొన్నారు.



యూజీడీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సుజాతనాయక్

చంపాపేటలో : హస్తినాపురం డివిజన్‌లోని గోకుల్ ఎన్‌క్లేవ్ ఫేస్-2కాలనీలో సోమవారం కార్పొరేటర్ సుజాత నాయక్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జలమండలి నిధులు రూ.8.75లక్షలతో చేపట్టనున్న యూజీడీ నిర్మాణ పనులు నాణ్యతగా సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, దేరంగుల కృష్ణ, మమత, మల్లేష్‌గౌడ్, రాంచంద్రనాయక్, జానకిరామ్‌నాయక్, కాలనీ ప్రతినిధులు అశోక్‌రావు, శంకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి విరాళం

అఫ్జల్‌గంజ్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి హైదరాబాద్ సర్కిల్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్ రూ.34,16,750 విరాళాలు అందించారు. ఈ చెక్కును సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్ కల్నల్ రమేశ్ కుమార్, డీజీఎం జితేంద్ర కుమార్ శర్మ, లెఫ్టినెంట్ క్యాడర్ అత్యుల ఆనంద్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్ కుమార్ మాట్లాడుతూ... సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా తాము ఈ విరాళాన్ని యుద్ధవీరులు, మాజీ సైనికులు, యుద్ధ వితంతువుల సంక్షేమానికి అందజేశామన్నారు.



గవర్నర్ తమిళిసైకి చెక్కును అందజేస్తున్న హైదరాబాద్ సర్కిల్ ఎస్‌బీఐ సీజీఎం రాజేశ్ కుమార్



రాష్ట్ర రవాణా కానిస్టేబుల్స్ సంక్షేమ సంఘం సభ్యులు

రవాణా కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

వనస్థలిపురం, జనవరి 22(ఆంధ్ర జ్యోతి): తెలంగాణ రాష్ట్ర రవాణా కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ సంక్షేమ సంఘం నూతన కమిటీని నాగోల్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జి.శ్రీనివాస్, అధ్యక్షులుగా ఎన్.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.ప్రతీష్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా కె.గోవింద్ రాజ్, కోశాధికారిగా బీ.హనుమంత్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం.నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులుగా సీహెచ్. శ్రీనివాస్, ఆర్.చంద్రశేఖర్, ఎ.గౌతమి భవాని, సహాయ కార్యదర్శులుగా డి.నవీన్ కుమార్, సీహెచ్.గంగాధర్, కె.సింధూజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మాట్లాడుతూ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చెస్తామన్నారు. తమ నియామకానికి కృషి చేసిన అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

ఎల్బీనగర్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తు కార్మిక సంఘాల సంయుక్త వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరుపతలపెట్టిన సమ్మెను విజయవతం చేయాలని కోరుతూ సీఐటీయూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్‌నగర్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకట్‌లక్ష్మికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు వీరయ్య, కట్ట శ్రీనివాస్, గోపినాయక్, వెంకన్న, ఎల్లయ్యలు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, తిరుపతి పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడిగా నియమితులైన వేంనరేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న టీపీసీసీ ప్రధానకార్యదర్శి చిలుక మధుసూధన్‌రెడ్డి

- అబ్దుల్లాపూర్‌మెట్,ఆంధ్రజ్యోతి